ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 12 నవంబరు, 2026 | పేజీలు : 08



సిఎం సహాయ నిధి పేదలకు వరం

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

ప్రజాపక్షం/తొర్రూరు : సీఎం సహాయ నిధి పేద, మధ్య తరగతి కుటుంబాలకు వరం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారు వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం సీఎం సహాయ నిధి కింద మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు అనారోగ్యం కారణంగా ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. అనుకోని అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. లబ్ధిదారులు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని వైద్యసేవలు పొందాలన్నారు. ప్రజలకు

తరువాయి 2లో...

ప్రజాపక్షం/వేలేరు : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో అభివృద్ధి చేయని గ్రామం లేదని గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, రైతు భీమా, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం లాంటి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం అన్నారు. వేలేరు మండలంలో పర్యటించి రైతు వేదిక సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతువేదికలో తహశీల్దార్ కోమి, ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక రెడ్డి సంక్షేమ భవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవల ఏర్పాటైన మండల, గ్రామస్థాయి నూతన కమిటీల పనితీరు, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం, గ్రామాల వారిగా అభివృద్ధి

తరువాయి 2లో...



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన
ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రజాపక్షం/భూపాలపల్లి

రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి ధాన్యపు గింజను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి, మొగుళ్లపల్లి, ఇస్సిపేట తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి నష్ట పోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, తూకం, రవాణా ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, రైతులకు సకాలంలో డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి



సిఎం సభతో.. హరీశ్ పతనం ప్రారంభం

సిఎం సభను విజయవంతం చేయాలి
రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడురి శ్రీనివాస్

2



ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా

ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



2

సిఎం సహాయ నిధి పేదలకు వరం

(మొదటిపేజి తరువాయి)

ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్, మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్రాచారి, పట్టణ అధ్యక్షులు ముద్దసాని సురేశ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, మేకల కుమార్, మహేశ్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

(మొదటిపేజి తరువాయి)

కార్యక్రమాల అమలుపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కెసిఆర్ కుటుంబ ఆదాయం ఎంత? రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎంత పెరిగిందో చెప్పాలని ప్రశ్నిస్తూ అలాంటి అవకాశాల చిట్టా చెబితే నిరుపేదలు లేని రాష్ట్రంగా ఉంటుందని కేసిఆర్ ప్రశ్నించారు. అలాగే జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డా.టి.రాజయ్య నియోజక వర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో వివరించాలన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన సొంత ఊరికోసమే నీళ్లు తెచ్చుకున్నాడు, రోడ్డు తెచ్చుకున్నాడు తప్పా వేలేరు మండల అభివృద్ధికి ఆయన చేసింది ఏమీలేదని అన్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనఅందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బిల్ల యాదగిరి, కూరపాటి అశోక్, శ్రీనివాస్, మనోజ్, లక్ష్మణ్ నాయక్, కత్తి సంపత్,మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

ప్రజాపక్షం/కొడకండ్ల: కొడకండ్ల నూతన ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పిట్టల తిరుపతి బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ కొడకండ్ల మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు పోలీసు శాఖపై నమ్మకం కల్పించేలా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీసు శాఖ సమన్వయంతో పని చేస్తూ మండలంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా కృషి చేయాలన్నారు.



సిఎం సభతో.. హరీశ్ పతనం ప్రారంభం

ప్రజాపక్షం/ సిద్దిపేట : సిఎం రేవంత్ రెడ్డి సభతో సిద్దిపేట నియోజక వర్గంలో ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పతనం ప్రారంభం కావడం ఖాయమని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడురి శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ లక్కరసు సూర్యవర్మ, చిన్నకోడూరు,నంగునూరు మార్కెట్ కమిటీ చైర్మన్లు మీసం మహేందర్, దేవుల పల్లి యాదగిరి, నాయకులు రియాజ్, అలకంట మహేందర్, సాకి ఆనంద్ లతో కలిసి ఆయన మాట్లాడారు. సిద్దిపేటలో సిఎం రేవంత్ రెడ్డి సభ అనగానే ఎమ్మెల్యే హరీష్ రావు దశాబ్ది ఉత్సావాల పేరిట హడావుడి చేశారన్నారు. నియోజక వర్గానికి అభివృద్ధి నిధులు ఇవ్వడం లేదని గ్లోబుల్ ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి 30 సార్లు వచ్చినా వెంట్రుక కూడా పీక లేదని అహంకార పూరితంగా మాట్లాడిన హరీష్ రావుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

రిజర్వాయర్లు నిర్మించి కాలువలు తవ్వి సాగునీరు అందించ నందుకు, అభివృద్ధి పేరిట దోచుకు నందుకు హరీష్ రావు ముక్కు నెలకు రాసి క్షమాపణ చెప్పాలన్నారు. త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. నవంబర్ 19న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం, రెండో విడత బతుకమ్మ చీరల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేట సభ వేదిక నుంచి ప్రారంభిస్తారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సభకు ప్రజలు, మేధావులు, రైతులు, చేనేత కార్మికులు అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులకు న్యాయ చట్టాలపై అవగాహన

ప్రజాపక్షం/జనగామ టౌన్: జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జనగామ మండలంలోని నవాబుపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది మంచాల రవీంద్ర విద్యార్థుల హక్కులు, పోక్సో చట్టం, ఉచిత న్యాయ సహాయంపై వివరించారు. మహిళలు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీలు, అర్హత కలిగిన ఆర్థికంగా వెనుకబడిన వారు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహులు, పీఎం రెడ్డి, సువర్ణ, వాలంటరీస్ శేఖర్, జితేందర్ పాల్గొన్నారు.



పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజాపక్షం/పాలకుర్తి: బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ రాఘవరావులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కెటాయింపులు కలెక్టర్ మార్గదర్శకాల ప్రకారం ఆన్‌లైన్ ఆ్వరా పారదర్శకంగా చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన పేదలకే ఇల్లు కెటాయిస్తున్నామని, బీఆర్ఎస్, బీజేపి నాయకులు రాజకీయ లబ్ధి కోసం అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లను పూర్తి చేసి సాగునీరు అందించడమే ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు కుమార్, ఆది నారాయణ, నాగయ్య, రమేష్, శ్రీనివాస్‌రావు, యాకాంతరావు, మరీష్, వెంకన్న, నరేష్, సోమయ్య, ఎల్లయ్య, భాస్కర్, సలీం, కిషన్ నాయక్, యాకయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పౌర్ణమి వేడుకలను నిర్వహించాలి



ప్రజాపక్షం/పాలకుర్తి: పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి కోరారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరి ప్రదక్షిణ, అఖండ జ్యోతి దర్శనం, లక్షదీపోత్సవం కార్యక్రమాల వాల్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతోపాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్‌లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా భవనానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/తరిగొప్పుల: మండలంలోని అక్కరాజుపల్లి గ్రామ పంచాయితి పరిధిలో నూతనంగా నిర్మించనున్న మహిళా భవనానికి (వివో భవనం) బుధవారం నాడు గ్రామ సర్పంచ్ మంచినీళ్ల రాజు శంకుస్థాపన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా కొబ్బరి కాయ కొట్టి ముగ్గు పోశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళా సంఘాలకు ఈ భవన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేష్, కార్యదర్శి ప్రవళిక, వార్డు మెంబర్ అనూష, లక్ష్మణ్, సుజాత, వెంకటస్వామి, సంపత్, జ్యోతి, రమేష్, వీరన్న, జైపాల్ రెడ్డి, కిష్టయ్య, రవీంద్ర చారి, నరేష్, హరీష్, గ్రామస్థులు పాల్గొన్నారు.





విద్యతోనే సమాజాభివృద్ధి

మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి : కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజాపక్షం/భూపాలపల్లి : విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం స్వతంత్ర భారత దేశ తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, మైనారిటీ నాయకులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.

ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా

ప్రజాపక్షం/గూడూరు : ఆర్థిక ఇబ్బందులతో ఆడబిడ్డల వివాహాలు భారంగా మారకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తున్నాయని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. గూడూరు మండలం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 78 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ , షాదీ ముబారక్ పథకాలు కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గూడూరు గ్రామసర్పంచ్ వాంకుడోత్ సునిత కొమ్మాలు నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగభవాని, ఎంపిపో సత్యనారాయణ నాయకులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ దరఖాస్తులకు చివరి అవకాశం

ప్రజాపక్షం/కన్నాయిగూడెం: అనివార్య కారణాలవల్ల చదువును మధ్యలో ఆపేసి ఉన్నత చదువులకు వెళ్లాలన్న ఆలోచన కలిగిన కన్నాయిగూడెం, ఏటూరునాగారం మండలాలో గల విద్యార్థిని, విద్యార్థులు ఓపెన్ టెన్త్,ఇంటర్, తరగతులలో ప్రవేశాలు పొందెందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ పూర్తి చేసుకునే అవకాశాన్ని నవంబర్12 వ తేది గురువారం వరకు పొడిగించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం ఉన్న విద్యా పీఠం ద్వారా నిర్వహించబడుతున్న ఓపెన్ టెన్త్ ఇంటర్ తరగతులలో ఆసక్తి కలిగిన యువతి యువకులు చివరి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని 9491823397 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలనీ ఏటూరునాగారం జడ్పిహెచ్ఎస్ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ పోడెం సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

వార్డు సభ్యులకు తెలియని ఇందిరమ్మ జాబితా!

ప్రజాపక్షం/కాళేశ్వరం : మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు సంబంధించిన రెండో విడుత ఎంపిక జాబితాపై గ్రామంలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామసభ ఏర్పాటు చేయకుండానే జాబితాను నిర్ణయించారని, వార్డు సభ్యులకు కూడా ఈ విషయంపై సమాచారం లేదని వార్డు సభ్యులు ఆరోపించారు. గ్రామసభలో జాబితాను చదివి వినిపించకుండా హరిత హోటల్లో కొందరు కలిసి రహస్యంగా కొందరు కలిసి నిర్ణయం తీసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ళు నిజమైన అర్హులకు అందాలంటే జాబితాను గ్రామసభలో బహిరంగంగా ప్రకటించాలని వారు కోరారు. గ్రామసభ ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇళ్ళ జాబితాను అందరి ముందుంచాలని వార్డు సభ్యులు రేవెల్లి రాకేష్, నిట్టూరి మహేశ్, వెన్నపురెడ్డి విజయలక్ష్మి , రేవెల్లి మమత, పెద్ది లక్ష్మి , కావేరి జయలక్ష్మి , పానెం సంతోశ్, సయ్యద్ ఇమ్రాన్, బొల్లం రాజశేఖర్ అధికారులను డిమాండ్ చేసారు.

పుస్తక పఠనంతో విజ్ఞాన సమాజ నిర్మాణం



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా భారత తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని బుధ వారం ప్రముఖ సామాజికవేత్త, "ఐ లవ్ రీడింగ్ – ఐ లైక్ లైబ్రరీ" కార్యక్రమ ఫౌండర్ నిమ్మల శ్రీనివాస్ విద్య, పుస్తక పఠనం, గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు. విద్య అనేది వ్యక్తి జీవితంలో వెలుగులు నింపే శక్తి అని, పుస్తక పఠనం విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు ఆలోచనా విధానాన్ని మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో చదివే అలవాటును పెంపొందించడం, ప్రతి ఒక్కరికీ పుస్తకాలు అందుబాటులో ఉండేలా చూడడం సమాజ బాధ్యత అని అన్నారు.ఇళ్లలో అవసరం తీరిన పుస్తకాలను నిరుపయోగంగా ఉంచకుండా అవసరార్థులకు, పాఠశాలలు, కళాశాలలు, గ్రంథాలయాలకు డొనేట్ చేయాలని నిమ్మల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పుస్తక దానం ద్వారా మరొకరికి విజ్ఞానాన్ని అందించవచ్చని, పుస్తకాలు అవసరమైన గ్రంథాలయాలు, విద్యార్థులు, సంస్థలకు సంబంధించిన వివరాలు తెలుసుకోవడానికి 9949709866 నంబర్‌ను సంప్రదిస్తే ఎక్కడ ఏ పుస్తకాలు అవసరమో వాటి వివరాలను తెలియజేస్తానని తెలిపారు. పుస్తక పఠనాన్ని ఉద్యమంగా మార్చి విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

రామంజపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ గుండెపోటుతో మృతి



ప్రజాపక్షం/ వెంకటాపూర్ : మండలంలోని రామానుజపురం ఫీల్డ్ అసిస్టెంట్ నిమ్మల నరసయ్య గుండెపోటుతో మృతి చెందాడు. బుధవారం ఉదయం నరసయ్య ఉపాధి పనుల పని ప్రదేశానికి వెళ్లగా అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. అక్కడ ఉన్న సర్పంచ్ అశోక్ కూలీలు వెంటనే సిపిఆర్ చేసి ములుగు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే నరసయ్య మృతి చెందాడు. నరసయ్యకు భార్య వనిత కుమారులు పృథ్వీ రాజ్ దేవరాజ్ ఉన్నారు. విషయం తెలుసుకున్న మండల పరిషత్ అధికారులు ఎంపీడీవో మూడు రాజు, ఏపీవో మాలోతు రాజు చేరుకొని సమస్య తెలుసుకున్నారు. దహన సంస్కరణలకు మండల పరిషత్ కార్యాలయం నుండి 20 వేలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఒ షాజిదా, మల్లంపల్లి ఏపీవో నారగాని సునీత, పంచాయతీ సెక్రటరీలు నాగరాజు, రజనీకర్, మహేందర్ , గీత, రేవతి, ఫీల్డ్ అసిస్టెంట్లు రామాచారి ,భాస్కర్, సారంగపాణి, నాగరాజు, సునీత ,రాధిక , మాజీ ఎంపీపీ ఆషాడపు దేవేందర్ ,మాజీ సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి గ్రామంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం /నడికూడ : నడికూడ మండలం చౌటుపర్తి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాను సారం (ఐకెపి)గ్రామ సమైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చౌటు పర్తి గ్రామ సర్పంచ్ ఓదేల రూప సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్నెం మల్లారెడ్డి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు.ఏ గ్రేడ్‌కు రూ.2461,సాధారణ రకానికి రూ.2441ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఏఓ పోరిక జైసింగ్, ఏపిఎం నాగేశ్వర రావు, నడికూడ గ్రామ సర్పంచ్ కుర్ల మలహల్ రావు, ఐకెపి గ్రూప్ సభ్యులు వాణి, సునీత,లత, లక్ష్మి , బండి శంకర్ ముదిరాజ్, నారాయణ ,గ్రామ కార్యదర్శి స్రవంతి, గ్రామ ఉప సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

ప్రభుత్వ టీచర్ కటుకోజ్వల సతీష్



ప్రజాపక్షం /నడికూడ : జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా నడికూడ మండలం పులిగిల్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రి, ప్రముఖ విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 11వ తేదీన జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటామని విద్య అనేది కేవలం చదవడం,రాయడం మాత్రమే కాదని, మనిషి జీవితానికి సరైన దిశానిర్దేశం చేస్తూ,వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాసానికి, సామాజిక చైతన్యానికి పునాది వేస్తుందని విద్య ద్వారానే సమాజంలో అజ్ఞానం, మూఢనమ్మకాలను తొలగించి సమానత్వం, సామాజిక న్యాయం సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందినప్పుడే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరవుతూ ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా నేర్చుకోవాలని, పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, క్రమశిక్షణ, సమయపాలన,మంచి నడవడికతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉపాధ్యాయులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కటుకోజ్వల సతీష్‌తో పాటు ఉపాధ్యాయులు ఉమ, పద్మ, కవిత, ప్రదీప్, రాజేష్, రమేష్, నిరోషా తదితరులు పాల్గొని విద్యార్థుల చేత సూర్య నమస్కారాలు చేయించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు జాతీయ విద్యా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.

ఆచార్య సందిరి బాలయ్య గంగపుత్ర సేవలు చిరస్మరణీయం

ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

టిజిఎస్ రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : దివంగత ఆచార్య సందిరి బాలయ్య గంగపుత్ర జయంతిని పురస్కరించుకొని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన సంప్రదాయ మత్స్యకార గంగపుత్రుల హక్కుల సాధన కోసం ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోనే గంగపుత్ర కలం పేరుతో సంఘాన్ని స్థాపించి గంగపుత్రుల ఆర్థిక విద్యా రాజకీయ సామాజిక అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు స్వర్గీయ ఆచార్య సందిరి బాలయ్య గంగపుత్ర అని కొనియాడారు. గంగపుత్ర కుల అభ్యున్నతికి హక్కుల సాధనకు ఆయన చేసిన విశేష సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఆయన ఆశయాలు పోరాట పటిమ సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు అణగారిన మత్స్యకార గంగపుత్ర సమాజ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.అదేవిధంగా దివంగత ఆచార్య సందిరి బాలయ్య గంగపుత్ర జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. గంగపుత్రుల ఆత్మగౌరవం హక్కులు అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన స్వర్గీయ ఆచార్య సందిరి బాలయ్య గంగపుత్ర ఆశయ సాధనే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం




ప్రజాపక్షం/ఎల్కతుర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఉచిత అల్పాహారం అందించే కార్యక్రమం ఎల్కతుర్తి మండలం గోపాలపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభమైంది.ఈ సందర్భంగా గ్రామ ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించడంతో పాటు చదువుపై మరింత ఆసక్తి పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది.విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రె లక్ష్మి , ఉప సర్పంచ్ మారుపాక సందీప్, జెడ్పీహెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు కిషన్ రావు, ఎంపీపీఎస్ బస్టాండ్ ప్రధానోపాధ్యాయులు సదానందం, గ్రామ పంచాయతీ కార్యదర్శి మిల్కూరి గణపతి, వార్డు సభ్యులు శ్రీపతి లావణ్య, జూపాక సంధ్యారాణి, వల్లెపు స్వప్న, పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రజాపక్షం/హసన్ పర్తి : ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రైతురాజు 1వ డివిజన్ పలివెల్పుల ఒఆర్ఆర్ వద్ద నిర్మిస్తున్న నూతన గృహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు, హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతన గృహ నిర్మాణానికి శుభారంభం పలికారు. అనంతరం రైతు రాజు, వారి సతీమణికి నూతన గృహ నిర్మాణం విజయవంతంగా పూర్తయి, సుఖసంతోషాలతో వారి కుటుంబం కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెట్టుగుట్ట దేవస్థానం చైర్మెన్ పైడిపాల రఘు చందర్, హసన్‌పర్తి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజేష్ రెడ్డి, మండల అధ్యక్షులు అశోక్, మాజీ కార్పొరేటర్ జానీ శిబారాణి అనిల్, మాజీ పాక్స్ చైర్మన్ బుద్దే పెద్దన్న, సీనియర్ నాయకు బైరీ లింగమూర్తి, బిజిలి సంపత్, గాదె రాము,ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్



ప్రజాపక్షం/భీమదేవరపల్లి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ గజ్జెల సృజన రమేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభించేలా కొనుగోలు కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా తమ ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు సమస్వయంతో పనిచేయాలని కోరారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి, బొక్కల స్రవంతి, పూసకోయిల ప్రకాష్, మొండయ్య, రమేష్, సతీష్, శారద, అశోక్, చింత రాజు, జక్కుల అనిల్, వెంకటేష్, వ్యవసాయ శాఖ ఎఒ, ఎఇఒ, గ్రామ కార్యదర్శి, సిసి సదానందం, సిఎలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసి ప్రత్యేక బస్సులను వినియోగించుకోవాలి



ప్రజాపక్షం/తొర్రూరు: కార్తీక మాసం ప్రారంభమైన సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పంచారామాలకు, శబరిమల, శ్రీశైలం వంటి పుణ్యక్షేత్రాలకు తొర్రూరు డిపో నుండి అద్దె ప్రాతిపదికన అతి తక్కువ చార్జీలతో సురక్షితంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను వినియోగించుకునే అవకాశాన్ని కల్పిస్తుందని తొర్రూరు డిపో మేనేజర్ కె.ప్రసూనలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచారామాలలో అమరావతి(అమృతేశ్వరాలయం) , భీమవరంలోని సోమేశ్వరాలయం, పాలకొల్లులోని క్షీర రామలింగేశ్వరాలయం, ద్రాక్షారామంలోని భీమేశ్వరాలయం, సామర్లకోటలోని కుమార రామ భీమేశ్వరాలయం, శబరిమల, శ్రీశైలం వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. తీర్థయాత్రలకు వెళ్లాలనుకునే భక్తులు పూర్తి వి వరాల కోసం తొర్రూరు డిపో కార్యాలయంలో సంప్రదించాలన్నా రు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

2029 ఎన్నికల్లో బిసిల రాజ్యాధికారమే లక్ష్యం

ప్రజాపక్షం/భూపాలపల్లి : 2029 ఎన్నికల్లో బీసీల నేతృత్వంలో బహుజన రాజ్యాధికారాన్ని సాధించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రం సత్యనారాయణ ప్రకటించారు. బీసీ లకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, జనాభా దామాషా ప్రకారం వాటా దక్కాలంటే రాజకీయ అధి కారం సాధించడమే ఏకైక మార్గమని అన్నారు. బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పైడిపల్లి రమేష్ ఆధ్వర్యంలో బుధ వారం భూపాలపల్లిలో జిల్లా కేంద్రంలోని సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ లో నిర్వహించిన బీసీ ముఖ్య నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రస్థాయిలో అన్ని నియోజకవ ర్గాల నాయకులు, బీసీ సంఘాలు, కుల సంఘాల అధ్యక్షులతో జరిగిన సమగ్ర సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలులో భాగంగానే భూపాలపల్లిలో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.బీసీలకు విద్య,



ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం న్యాయమైన వాటా దక్కడం లేదని, 56 శాతా నికి పైగా ఉన్న బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించ డంలో రాజకీయ పార్టీలు విఫలమయ్యాయని విమ ర్శించారు. గత 76 ఏళ్లుగా బీసీలకు న్యాయం జరగలే దని, హక్కుల సాధనకు బీసీ రాజ్యాధికార ఉద్యమమే మార్గమని పేర్కొన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో వచ్చే 15 రోజుల్లో గ్రామ స్థాయి, మండలస్థాయి బీసీ చైతన్య సమావేశాలు నిర్వ హించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం భూపాలపల్లిలో వేలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, సమీపం లోని మంథని, రామగుండం, ములుగు, పెద్దపల్లి, హుజూరాబాద్ నియోజకవర్గాల నాయకులను, బీసీ సంఘాలను కూడా సమీకరిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుంచి బీసీలను పెద్ద సంఖ్యలో తరలించి ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు కోట రాజబాబు గౌడ్, జక్కుల వంశీకృష్ణ (బీసీ జేఏసీ చైర్మన్), గడ్డం భాస్కర్ (ఓబీసీ ప్రధాన కార్యదర్శి), బార్ అసోసియే షన్ అధ్యక్షుడు కూనూరి సురేష్,యాదవ మహా సంఘం జిల్లా నాయకులు మేకల సంపత్ కుమార్, క్యాతరాజు సాంబమూర్తి, పిప్పాల రాజేందర్, ముద్ద మల్ల భార్గవ్, పున్నమి రవి, తాటి వెంకన్న,టిఆర్పీ అధ్యక్షుడు రవి పటేల్, నరేష్ నేత, గుంజ స్వామి, తో పాటు వివిధ బీసీ కుల సంఘాల అధ్యక్షులు, కార్యద ర్శులు, నాయకులు పాల్గొన్నారు.

టిపిటిఎఫ్ మండల అధ్యక్షునిగా మల్లారెడ్డి

ప్రజాపక్షం/బచ్చన్నపేట : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టీపీటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా మల్లారెడ్డి, ఉపాధ్యక్షునిగా ఆర్ యాదగిరి ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అంకుషావలి ఎన్నికల నిర్వహణ అధికారిగా వ్యవహరించగా, జిల్లా కార్యదర్శి ఎం కవిత ఎన్నికల పరిశీలకురాలిగా హాజరై ఎన్ని కల ప్రక్రియను పర్యవేక్షించారు. వారితోపాటు ఉపాధ్యక్షులుగా నరసింహారెడ్డి, రాజేశ్వరి, అమీర్, ప్రధాన కార్యదర్శిగా గిరీష్, కార్యదర్శులుగా కృష్ణ, వెంకట నరసింహారెడ్డి, ముజీబ్, వెంకటల క్ష్మితోపాటు తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యారంగ పరిరక్షణ, ప్రభుత్వ విద్యారంగవిద్యారంగ బలోపేతం లక్ష్యంగా టిపిటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.

ఎరువుల విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

జనగామ జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని

ప్రజాపక్షం/లింగాలఘణపురం : మండలంలోని లింగాల ఘణ పురం, జీడికల్, వనపర్తి గ్రామాలలోని అగ్రోస్ కేంద్రాలను జన గామ జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి విత్తనాలు ఎరువుల నిల్వలు పరిశీలించి స్టాక్ రిజి స్టర్‌లను అమ్మకాల రిజిస్టర్‌లను కొనుగోలు రిజిస్టర్‌లను తదితర రికార్డులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరు వులు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు అందించాలని ఎలాంటి అక్రమ నిలువలు, అధిక ధరల విక్రయాలను నిబంధన ప్రకారం నిర్వహించాలని నిబంధనలకు ఉల్లంఘటన పాటించాలని దుకాణ దారులకు సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యా మ్నాయ పంటలు కూరగాయల సాగు పెరటి కోళ్ల పెంపకం సూక్ష్మ సేంద్యా పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. వాతావరణ పరిస్థితులు వర్షపాతం అంచనాలు ఎల్ నినో ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగాన్ని తగ్గించే ఆరుతడి పంటలు ఐడి క్రాస్ ఇరిగేటెడ్ డ్రై క్రాప్‌ను సాగు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని వారు సూచించారు. వరి మొక్కజొన్న వంటి అధిక నీటి అవసర మయ్యే పంటలపై ఆధారపడకుండా కుసుమ శనగ వేరుశనగ పొద్దు తిరుగుడు నువ్వులు కంది తదితర ప్రత్యామ్నాయ పంటలను సాగునీయడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవచ్చని మెరుగైన ఆదాయం పొందవచ్చని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నజరుద్దీన్, దుకాణదారులు యజ మానులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ

ప్రజాపక్షం/మంగపేట : మంగపేట మండలంలో పూరేడుపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కొప్పుల విజయలక్ష్మి కుటుంబాన్ని అలాగే మొట్లగూడెం గ్రామంలో కుడుముల శ్రీనివాస్ దశదిన కర్మలో వారి కుటుంబాన్ని శనిగకుంట గ్రామంలో కుంజా పూర్ణ చందర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంత్రి సీతక్క తనయుడు తెలంగాణ యువజన సెక్రెటరీ కుంజా సూర్య పరామర్శించి బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ మీకు అ ండగా ఉంటుందని భరోసా ఇచ్చి బాధిత కుటుంబాలను మనోధ ర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మంగపేట కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షులు చేట్టిపల్లి వెంకటేశ్వర్లు, ములుగు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షు లు అయ్యోరి యానయ్య పూజారి సురేంద్రబాబు, మండల యూ త్ కాంగ్రెస్ అధ్యక్షులు బాడిషా ఆదినారాయణ, జిల్లా అధికార ప్ర తి నిధి యూత్ కాంగ్రెస్ ఎడ్ల నరేష్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి జం గ ం భానుచందర్, మండల కోశాధికారి చాదా మల్లయ్య, మల్లూరు ల క్ష్మీ నరసింహ స్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఎర్రంగాని సురేష్, బోడ బు రయ్య, మండల అధికార ప్రతినిధి తాతినేని హరికృష్ణ, యూత్ కాం గ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నూతన కంటి రాజు పాల్గొన్నారు.



ఘనంగా కట్టమైసమ్మ తల్లి పండుగ

ప్రజాపక్షం/జఫర్‌గఢ్ : జాఫర్‌గఢ్ మండ లంలోని షాపల్లి గ్రామంలో ముదిరాజ్ కుల స్తుల ఆధ్వర్యంలో కట్టమైసమ్మ తల్లి పండు గను ఘనంగా నిర్వహించారు.ఈ పండుగ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ తాళ్లపల్లి సు భాష్ చంద్రబోస్, ఉప సర్పంచ్ మమతా రా జు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండు గను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

స్కూల్‌లో కిడ్స్ స్పోర్ట్స్ డే వేడుకలు

ప్రజాపక్షం/జనగామ : జనగామలోని నా రాయణ హైస్కూల్‌లో ఎన్‌పిఎల్ లో భాగం గా బ్రాంచ్ లెవెల్ కిడ్స్ స్పోర్ట్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించా రు.ఈ కా ర్యక్రమంలో చిన్నారులు ఎంతో ఉత్సాహం గా పాల్గొని వివిధ క్రీడా పోటీల్లో తమ ప్రతి భను కనబర్చారు. వివిధ ఆటల పోటీలు ని ర్వహించి విజేతులుగా నిలిచిన విద్యార్థుల కు బహుమతులు, ప్రశంసా పత్రాలు అం ద జేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా డిజిఎం రిజ్వానా, ప్రిన్సిపా ల్ ఫ రా్హనా, వైస్ ప్రిన్సిపాల్ మమత, ఈ కిడ్స్ కోఆర్డినేట ర్ శిరీష, ఎఓ చారి, ఎడి విక్రమ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితునికి రూ.1.25లక్షల సాయం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: రోడ్డు ప్రమా దంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందు తున్న తేలుకంటి భరత్‌కు స్నేహితులు, గ్రా మస్థులు ఆర్థికంగా అండగా నిలిచారు. బచ్చ న్నపేటకు చెందిన భరత్ ఈ నెల 4న ద్విచ క్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా కుక్క అ డ్డురావడంతో ప్రమాదానికి గురయ్యాడు. త లకు తీవ్ర గాయాలు కావడంతో సికింద్రాబా ద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొం దుతున్నారు. వైద్యఖర్చులు రోజుకు సుమా రు లక్ష అవుతుండడంతో కుటుంబం ఆర్థిక ంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. విష య ం తెలుసుకున్న స్నేహితులు, గ్రామస్థులు రూ.1.25లక్షలు సేకరించి బుధవారం కు టుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో అండగా నిలిచిన దాతలకు కుటుంబ సభ్య లు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా వంగాల కళ్యాణి

ప్రజాపక్షం/జనగామ : జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా జనగామ పట్టణానికి చెందిన మున్సిపల్ మాజీ కౌన్సి లర్ వంగాల కళ్యాణి నియమితులయ్యారు. అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్ష రాలు ఆల్కా లంబా ఆమోదంతో రాష్ట్ర అధ్య క్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ప్రకటించారు. సీని యర్ నాయకులు, పిఏసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి సతీమణి వంగాల కళ్యాణి మూడు సార్లు జనగామ మున్సిపల్ కౌన్సిలర్‌గా పని చేశారు. పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారు. వంగాల కళ్యాణి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కూడా పనిచేశారు. జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతం, రాజకీయాల్లో మహిళ్ని ప్రోత్సహిస్తూ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసు కుపోవడం లక్ష్యంగా వంగాల కళ్యాణిని జిల్లా అధ్యక్షురా లుగా నియమించినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా



వంగాల కళ్యాణి మాట్లాడుతూ తనను గుర్తించి జిల్లా మహిళా కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించినం దుకు ఆనందంగా ఉందన్నారు. అనుభవమై న కౌన్సిలర్‌గా, కాంగ్రె స్‌లో ఆటుపోట్లు ఎదుర్కొన్న నా య కురాలిగా జిల్లాలో మహిళా కాంగ్రె స్‌ను విస్తరించడ ం కో సం కృషి చేస్తానన్నారు. దేశ ప్రధానికిగా రాహుల్ ను చూ డాలన్నదే తన లక్ష్యమని, రాష్ట్రంలో ముఖ్యమం త్రి సారధ్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలకు విస్తృతంగా ప్రజల్లో కి తీసుకెళ్తాన న్నారు. తన నియామకానికి సహకరించిన ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డి, కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశశ్వినిరెడ్డి, జనగామ ఇంఛా ర్జీ, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, జి ల్లా అధ్యక్షురాలు లకా వత్ ధన్వంతిలకు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుండి జనగామలో రాష్ట్రస్థాయి సెపక్తక్రా క్రీడలు

ప్రజాపక్షం/జనగామ : జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మ కంచ మినీ స్టేడియంతో నవంబర్ 12 నుండి 14 వరకు 14 సంవత్సరాల లోలు బాలబాలికలకు రాష్ట్ర స్థాయి సెప క్తక్రా క్రీడలు జరగనున్నాయి. ఈ క్రీడలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మంద వంది క్రీడాకారులతో పాటు 40 మంది కోచ్‌లు, మేనేజర్లు రానున్నట్లు క్రీడాధికా రులు తెలిపారు. జనగామ జిల్లా క్రీడా రంగంలో మరో ప్రతిష్టాత్మక ఘటానికి వేదిక కానుందని, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇవి జరగనున్నాయి. ఈ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ఉమ్మడి జిల్లాల పరిధిలోని 10 జిల్లాల నుండి క్రీడాకారులు రానున్నారు. ఈ క్రీడల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. జిల్లా పోలీస్, విద్యా, వైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ తదితర సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత, వైద్య సేవలు, తాగునీరు, పారిశుధ్యం, వసతి రవాణా క్రీడా ప్రాంగణానికి సంబంధించిన అన్ని సదుపా యాలను సిద్ధం చేశారు. బాల బాలికలకు ప్రత్యేక వసతి సౌకర్యాలు క్రీడల సందర్భంగా బాలబాలికలకు ప్రత్యేక వసతి సౌకర్యాలు కల్పించారు. పోటీలలో పాల్గొనే బాలి కలు, వారితో పాటు వచ్చే మహిళా ఎస్కార్ట్ ఉపాధ్యా యుల కోసం పెంబర్తిలో ప్రత్యేక వసతి సౌకర్యాలు ఏర్పా టు చేశారు. ఈ ఏర్పాట్లను జిసిడిఓ పర్యవేక్షిస్తున్నారు. ఈ పోటీలు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జరగనున్నాయి. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారి సందీప్‌కుమార్ ఝా మార్గద ర్శకత్వం, పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. జిల్లా వి ద్యాశాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు క్రీడా విభాగం సిబ్బంది వివిధ శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశారు. క్రీడాకారుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందిం చడం, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడం, రా ష్ట్ర స్థాయిలో జనగామ జిల్లాకు మంచిపేరు తీసుకురావ డ ం కోసం ఈ క్రీడలు ఎంతో ఉపయోగ పడతాయని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు.

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం

ప్రజాపక్షం/మంగపేట : ఇందిరమ్మ రాజ్యంలో ఇంటి ం టా సౌభాగ్యం అవుతుందని సీనియర్ కాంగ్రెస్ నాయకు లు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశి వరెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని అకినేపల్లి మల్లారం గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇందిరమ్మ నూతన గృహప్రవేశానికి ఆయన ముఖ్య అతి థిగా హాజరై రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ, మారుమూల గ్రామాల అభివృద్ధికి పేదల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క నాయకత్వం లో పేదలకు సంక్షేమం పల్లెలకు అభివృద్ధి పరుగులు పెడు తున్నాయని అన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో గ్రా మాల్లో గుడిసెలు లేనివిధంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇ ళ్ళను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్య క్షులు చెట్టుపల్లి చౌదరి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నా సిరెడ్డి నాగిరెడ్డి, ధూళిపాల బాలకృష్ణ, కటుకూరి శేష య్య, ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న, నా యకు లు రాజమల్ల సుకుమార్, తొండపు సంజీవరెడ్డి, మా జీ గ్రా మ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ మోయినుద్దీన్ చారి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెట్టుపల్లి పూలమ్మ, రాజు, ఎ లం దాసరి, ముత్తయ్య, ఇనుముల నరసింహారావు, చెట్టు పల్లి నరసింహారావు, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తాతో జు పార్వతి, పెద్దోజు సామ్రాజ్యం, చెట్టుపల్లి అరుణకు మారి, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న రేవంత్‌రెడ్డి సర్కార్

ప్రజాపక్షం/తొర్రూరు : రెండు టీఎంసీల నీటిని కాళేశ్వరం నుంచి ఎత్తిపోసేందుకు ఇప్పటికి అవకాశం ఉన్నప్పటికీ మాజీ మంత్రి కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే రాజకీయ కక్షతోనే నీటిని ఎత్తిపోయకుండా కాళేశ్వరం ప్రాజెక్టును పక్కన పెట్టి రైతులను రేవంత్ రెడ్డి సర్కార్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం తొర్రూరు మండలంలోని ఖానాపురం గ్రామంలో ఎండి పోయిన పంట పొలాలను పరిశీలించి బాధిత రైతు లతో మాట్లాడారు. గ్రామానికి చెందిన రైతులు ఈదు నూరి రవీందర్, సోమన్న తమకు ఎదురైన పంట నష్టాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వివ రించారు. ఐదు ఎకరాల్లో మొక్కజొన్న, మరో ఎక రంలో వరి సాగు చేశామని, విత్తనాలు, ఎరువులు, దుక్కులు, కూలీల ఖర్చులతో కలిపి సుమారు 1.20ల క్షల పెట్టుబడి పెట్టామని రైతులు తెలిపారు. సాగునీరు సక్రమంగా రాక పంటలు ఎండిపోవడంతో పెట్టిన పెట్టుబడులు సైతం తిరిగి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన



వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతుల సంక్షేమమే తమ లక్ష్యమని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతుల కష్టాలను పట్టించుకో వడం లేదని విమర్శించారు. రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేస్తే ఈ రేవంత్‌రెడ్డి తెచ్చిన కరువుతో పంటలు ఎండి రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం నుంచి కనీసం భరోసా కల్పించడం లేదన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, పంట నష్టపరిహారం అందించ డంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రెండు టీఎంసీల నీటిని కాళేశ్వరం నుంచి ఎత్తిపోసేం దుకు ఇప్పటికి అవకాశం ఉన్నప్పటికీ మాజీ మంత్రి కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే రాజకీయ కక్షతోనే నీటిని ఎత్తిపోయడం లేదని ఆరోపించారు. రైతుల రైతుల ప్రయోజనాల కంటే రాజకీయాలే ముఖ్యమా అని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నీరు అందు బాటులో ఉన్నా సాగునీరు ఇవ్వకుండా రైతుల పంట లను ఎండబెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాజకీయ కక్షలు పక్కనపెట్టి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఎండిపోయిన పంటలకు తక్షణమే నష్టపరిహారం అందించడంతో పాటు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మండల కార్యదర్శి నలమాస ప్రమోద్, పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, అను మాండ్ల ప్రదీప్‌రెడ్డి, కుర్ర శ్రీనివాస్‌గౌడ్, వెంకన్న, జైసిం గ్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

మరిపెడ నూతన ఎస్‌హెచ్‌ఒగా వెంకన్న బాధ్యతలు



ప్రజాపక్షం/మరిపెడ : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పోలీసు స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌ఒగా బుధవారం బానోతు వెంకన్న బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ ఎస్ ఐగా పని చేస్తున్న గండ్రాతి సతీష్ ఇటివల ఎస్పి ఆఫీస్‌కు అటాచ్ కాగా, నర్సంపేట ఎస్ఐగా పని చేస్తున్నా బానోతు వెంకన్న బదిలిపై ఇక్కడికి వచ్చి చార్జీ తీసుకున్నారు.

రైతు కష్టాలకు ప్రభుత్వ విధానాలే కారణం!

ప్రజాపక్షం/గూడూరు : రైతాంగం ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమ వుతున్నాయని సీపీఐ(ఎంఎల్) న్యూడెమో క్రసీ పార్టీ గూడూరు సబ్ డివిజన్ నాయ కులు జోగ రణధీర్ విమర్శించారు. ప్రభుత్వ విధానాలను కారణంగా వ్యవ సాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబ డుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు సబ్ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో కామ్రేడ్ పడి గ శ్రీను అధ్యక్షతన బుధవారం నిర్వహిం చిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గోని మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు అకాల వర్షాలు కరువు పరిస్థితుల కార ణంగా రైతులు ప్రతి ఏటా తీవ్రంగా నష్టపో తున్నారని పంటలు దెబ్బతిన్న రైతులకు నిబంధనల పేరుతో కాలయాపన చేయ కుండా పూర్తిస్థాయి నష్టపరిహారం అందిం చాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంతో పాటు సాగు నీటి వసతులను మెరుగుపరచాలని ప్రభు త్వాలను కోరారు.రైతులు ఆరుగాలం శ్రమి ంచి పండించిన ధాన్యం ప త్తి మిర్చి తది తర పంటలకు మార్కట్‌లో స రైన ధరలు లభించకపోవడం వల్ల పెట్టుబడులు కూడా తిరిగి రాని పరస్థితి నెలకొందన్నారు.

ఇంటి పన్నులు తగ్గించాలని ఎమ్మెల్యేకు వినతి

ప్రజాపక్షం/తొర్రూరు : మున్సిపల్ పరిధిలోని గృహ, వాణిజ్య, ఇతర ఆస్తులపై పెంచిన పన్నులను వెంటనే తగ్గిం చాలని కోరుతూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి, మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్, మున్సిపల్ కమి షనర్ వి.శ్యాంసుందర్‌లకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, పలువురు పట్టణ ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్ పరిధిలో నివసిస్తున్న గృహ యజమానులు, వ్యాపార సంస్థల యాజమానులు, ప్రైవేట్ ఆసుపత్రులపై తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల ఇంటి పన్నుల విధింపులో భారీగా పెంచారు. గతంలో చెల్లిస్తున్న పన్ను లతో పోలిస్తే కొన్ని ఆస్తులకు సుమారు పది నుంచి పన్నెండు రెట్లు అధికంగా పన్నులు విధించబడుతున్నా యని దీంతో సామాన్య, గృహ యజమానులు, చిన్న, మధ్య తరహా వ్యాపారులు, వాణిజ్య సంస్థల యజమానులు, ప్రైవేట్ స్కూల్స్, ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, వ్యాపార నిర్వహణ ఖర్చులు, ఇతర ఆర్థిక భారాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇంతర భారీగా ఇంటి పన్నులు పెరగడం ప్రజలకు మరింత భారంగా మారిందన్నారు. తొర్రూరు మున్సిపా లిటీ ప్రజలకు పన్నులు తగ్గించాలని ఎమ్మెల్యే యశస్వినిరె డ్డికి, మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వి.శ్యాంసుందర్‌లకు వినతి పత్రాలు అందజే యగా వారు సానుకూలంగా స్పందించి పూర్తి సమాచారం తెలుసుకొని తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు తెలిపారు. ఇటీవల పెంచిన ఇంటి పన్నులను కనీసం యాభై శాతం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేశ్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల చక్రపాణి, కోశాధికారి చిదురాల శ్రీనివాస్, జేవీసీ నాయకులు తమ్మెర విశ్వేశ్వర్ రావు, అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, రమేశ్, ముత్తినేని జయప్రకాశ్, మొగుళ్ల రవీంద్రనాథ్, వ్యాపార స్తులు ప్రతాపని వెంకటేశ్వర్లు, ఇమ్మడి రాంబాబు, కెవి.రెడ్డి, తోట శ్రీనివాస్, దొడ్డ శ్రీనివాస్, కొల్లూరి రాంబాబు, కొనకళ్ల లక్ష్మి నారాయణ, కూరపాటి సోమ య్య, కందగట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కుటుంబాలకు మాజీ మంత్రి దయాకర్‌రావు పరామర్శ

ప్రజాపక్షం/తొర్రూరు : మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. బుధ వారం మండలంలోని కంతాయపాలెం గ్రామంలో తెలం గాణ ఉద్యమకారుడు బొల్లికొండ నాగరాజు ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని మాటేడు గ్రామ ఉపసర్పంచ్ దీకొండ సుధాకర్ తండ్రి దీకొండ చిన్న సాయిలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు బుధారపు శ్రీను తండ్రి బుదారపు లక్ష్మి నర్సమ్మ ఇటీ వల మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇరువురు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఓదార్చి ధైర్యాన్ని కల్పించారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లోని ఆరవ వార్డుకు చెందిన జర్నలిస్ట్ రాయిశెట్టి ఉపేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుం టున్న ఉపేందర్ ఆరోగ్య పరిస్థితిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అడిగి తెలుసుకున్నారు.ఈ కా ర్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మం డ ల కార్యదర్శి నలమాల ప్రమోద్, పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, కుర్ర శ్రీనివాస్‌గౌడ్, రాయిశెట్టి వెంకన్న, ధరావత్ జైసింగ్, హపావత్ సురేశ్, ధరావత్ బాలునాయక్, రాయిశెట్టి మానస యాకేందర్, రమేశ్, మంగళపల్లి వెంకన్న, డిష్ యాకయ్య, బాలాజీ, చంటి, వెంకన్న, అచ్చిబాబు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం సమ్మెతో చిన్నారులకు అందని టీకాలు

ప్రజాపక్షం/భూపాలపల్లి : న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 30వ రోజుకు చేరుకుంది. ఉద్యో గుల సమ్మెతో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. ముఖ్యంగా చిన్నారు లకు అందించాల్సిన ఉచిత టీకాల కార్యక్రమానికి ఆటంకం ఏర్పడటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతు న్నారు. చిన్నారులకు నిర్దిష్ట సమయంలో వేయాల్సిన టీకాలు సైతం ఆలస్యమవుతున్నాయని, టీకాల కోసం ఆసుపత్రులు, ఆరోగ్య ఉపకేంద్రాలకు వస్తున్న తల్లిదం డ్రులు వైద్య సిబ్బంది అందుబాటులో లేక నిరాశతో వెనుది రుగుతున్నారని ఎన్‌హెచ్ఎం జేవీసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు న్యాయమైన డిమాండ్లను పరి ష్కరించి సమ్మెను విరమింపజేయాలని ఎన్‌హెచ్ఎం జేవీసీ డిమాండ్ చేసింది. చిన్నారుల టీకాల కార్యక్రమం యథావి ధిగా కొనసాగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం జేవీసీ జిల్లా అధ్య క్షుడు బడితల రమేష్, ప్రధాన కార్యదర్శి మధు, కార్యని ర్వాహక అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షుడు డాక్టర్ రఘురాం, సలహాదారులు శ్రీనివాస్, ప్రభాకర్, జిల్లా సమ న్వయకర్త ప్రవీణ్, డాక్టర్ జగదీష్, మీడియా ఇన్‌చార్జి రాజు, డాక్టర్ విజయ్, డాక్టర్ బాలకృష్ణ, కృష్ణవేణి, పార్వ తితో పాటు ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ఫార్మసీ అధికా రులు, కాంటింజెంట్ కార్మికులు పాల్గొన్నారు.

దశదిన కర్మలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



ప్రజాపక్షం/మంగపేట : మంగపేట మండల బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ సోదరుడు కుడుముల శ్రీనివాస్ దశదిన కర్మలు బుధవారం మంగపేట మండలం మెట్లగూడెం (మల్లూరు) గ్రామంలోని వారి స్వగృ హంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుడుముల లక్ష్మీనా రాయణతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం మండల పార్టీ మాజీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఖాజాపాషా మంగపేట మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్ పాక్స్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ ఏటూరునాగారం మండల మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ పాషా, మాజీ ఎంపీటీసీ అమిలి చంద్రం, నర్సింహాసాగర్ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, నర్సాపూర్ బోర్ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ, మండల మాజీ ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, ఎస్టీ సెల్ మండల మాజీ అధ్యక్షులు తోలెం నర్సింహా రావు, రాంబాబు, కొమరం నర్సింహులు, యువ నాయకులు గౌని రమేష్, సోషల్ మీడియా వారియర్స్ బీసా సాంబయ్య, గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

నూతన ఎస్ఐగా చెన్నకేశవులు బాధ్యతలు స్వీకరణ

ప్రజాపక్షం/తరిగొప్పుల : మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా చెన్నకేశవులు బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలి కారు. అనంతరం ఎస్ఐ చెన్న కేశవులు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లపుడు అం దుబాటుఓల ఉంటూ న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. యు వత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మ ండ ల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బుధవారం మండల కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయ కులు ఐలేని సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమని, కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, నాగిరెడ్డి, అశోక్‌రెడ్డి, సర్పంచ్ విజయ, పాము శ్రీనివాస్, కృష్ణమూర్తి, సోమ నర్సయ్య, పెంటయ్య, కృష్ణమూర్తి, నర్సిరెడ్డి, అనిల్, యాకంరెడ్డి, రవివర్మ, పోశయ్య, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ఇంటి నిర్మాణ పనులను మండలంలోని మేకల తండాలో ఎల్లమ్మ పండుగ వేడుక లలో వారు పాల్గొన్నారు.

చిరంజీవిని ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రజాపక్షం/దేవరుప్పుల : దేవరుప్పుల మండలంలోని చిన్నమ డూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జనగాం సంతోష్ తన యుడి మొదటి పుట్టిన రోజు వేడుకను నిర్వహించగా ఆ వేడుకకు హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిరంజీవిని ఆశీర్వ దించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. వారి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయ కుడు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, యువజన నాయ కులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

ఎలినినో పై సంతలో విద్యార్థుల అవగాహన



ప్రజాపక్షం/పాపన్నపేట : పాపన్నపేట ఉన్నత పాఠశాల లోని యూత్ అండ్ ఈకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధ వారం పాపన్నపేటలో జరిగే అంగడిలో ఎలినినో పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్లకార్డులు పట్టుకొని నినా దాలు చేస్తూ కరపత్రాలు పంచుతూ అందరికి ఎలినినో పట్ల అవగాహన కల్పిస్తూ నీళ్లను కరెంటును పొదుపుగా వాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు అంజాగౌడ్, మోహన్ రావు, రమేష్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మానించుకోవాలి

ఎంపిడిఒ శ్రీనివాస్

ప్రజాపక్షం/రేగోడు: మండల కేంద్రం లోని నీటి ఎదుట ఉంది అని నీటిని పొదుపుగా వాడుకోవాలని ఇంటికి ఒక ఇంకుడు గుంత ఏర్పరచుకోవాలని వి బి జి రాంజీ పథకం ద్వారా నిర్మించుకో వాలని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు బుధవారం రేగోడు మండలంలోని కొత్వాల్ పల్లి మక్త వెంకటాపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల్లో ఉపాధి పనులకు జాబ్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వందరో జుల పని కల్పిస్తున్నామని అన్నారు. తాగునీటి సమస్య ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఖదీర్ తెలిపారు. బోరు బావుల కింద వరి సాగు చేయొ ద్దని వాటి స్థానంలో జొన్న మొక్కజొన్న పప్పు దినుసుల పంటలు వేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పం చులు సంగమ్మ ఉప్పు సర్పంచ్ భాస్కర్ నారాయణ వెంకటాపురం సర్పంచ్ సంగమేశ్వర్ గ్రామ కార్యదర్శులు తదిత రులు పాల్గొన్నారు

సెంట్రల్ పర్చేంజ్ విధానాన్ని రద్దు చేయాలి..



ప్రజాపక్షం/బెజ్జంకి : మండల కేంద్రంలో ఉన్న ఎస్సి, బీసీ వసతి గృహాల్లో అమలవు తున్న సెంట్రల్ పర్చేంజ్ విధానాన్ని రద్దు చేసి లోకల్ పర్చేంజ్ విధానాన్ని అమలు చేయాలని సిపిఐ మండల సహాయ కార్య దర్శి సంగెం మధు డిమాండ్ చేశారు.బుధ వారం వారు మాట్లాడుతూ సెంట్రల్ పర్చేంజ్ ద్వారా సరఫరా అవుతున్న నిత్య వసర సరుకులు నాణ్యత లేకపోవడంతో పాటు హస్టళ్ళకు సకాలంలో అందక పోవ డంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని అన్నారు. సంబం ధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి లోకల్ పర్చేంజ్ విధానాన్ని అమలు చేయా లని కోరారు.

నేరాల నివారణకు సిసి కెమెరాలు దోహదపడతాయి..

-సిద్దిపేట రూరల్ సిఐ విద్యాసాగర్

ప్రజాపక్షం/బెజ్జంకి : నేరాల నివారణకు సీసీ కెమోరాలు దోహదపడతాయని సిద్దిపేట రూరల్ సిఐ విద్యాసాగర్ అన్నారు.సురక్ష నేత్ర 7వ విడత కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని గాగిళ్లాపూర్ గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమోరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అథితిగా వారు హజరై స్థానిక ఎస్ఐ తోట తిరుపతితో కలిసి ప్రారంభిం చారు.అనంతరం వారు మాట్లాడుతూ నేరాల నియంత్రణ పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడమే లక్ష్యంగా సురక్ష నేత్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిం దని తెలిపారు సీసీ కెమోరాల ఏర్పాటు ద్వారా నేరాల నివారణతో పాటు ప్రజలకు మరింత భద్రత కల్పించవ చ్చని అన్నారు.గ్రామ భద్రతలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అందుకు గ్రామస్తులు సీసీ కెమోరాల ఏర్పాటకు సహకరించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ దివ్య, గ్రామస్తులు



తదితరులు పాల్గొన్నారు.

-సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి..

-సైబర్ క్రైమ్ ఏసిపి రాజు

సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండా లని సైబర్ క్రైమ్ ఏసీపీ రాజు తెలిపారు.బుధవారం మండల పరిధిలోని ఎల్లంపల్లిలోని మోడల్ స్కూల్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ మోసాలు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ టి.తిరుపతి,సైబర్ వారియర్‌లు శ్రీనివాస్,కిరణ్,రాజు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

15 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ



ప్రజాపక్షం/పాపన్నపేట : పాపన్నపేట మండల పరిధి లోని గాంధారిపల్లి గ్రామంలో బుధవారం రోజు ఇంది రమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన 15 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసినట్లు సర్పంచ్ పి. సిద్దిరామ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పేద, నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని పేర్కొ న్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక చొరవ, ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధత, అభివృద్ధి పట్ల దూరదృష్టితో నియోజకవర్గంలో అర్హులైన పేద కుటుంబా లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నా రని కొనియాడారు.గతంలో సరైన నివాస సదుపాయం లేక ఇబ్బందులు ఎదుర్కొన్న పేద కుటుంబాలకు ఇంది రమ్మ ఇళ్ల పథకం ఒక గొప్ప వరమని, ప్రతి అర్హులైన పేద వాడికి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, డిసిసి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అర్క అశోక్, గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు సంబంధిత అధికారులు తది తరులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రజలకు అవగాహన

సర్పంచ్ దివ్య శ్రీహరి గౌడ్

ప్రజాపక్షం/మనోహరాబాద్ : ఎల్‌నినో ప్రభావంతో భవి ష్యత్తులో ఎదురయ్యే వాతావరణ మార్పులు,నీటి కొరత వంటి సమస్యలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధి కారులు సూచించారు. ఈ మేరకు మనోహరాబాద్ మండ లంలోని చెట్లగౌరవరం గ్రామంలో సర్పంచ్ చింతకింది దివ్య శ్రీహరి గౌడ్ అధ్యక్షతన బుధవారం గ్రామసభ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావం వల్ల కలిగే పరిణామాలు,వాటిని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు వివరించారు. ప్రతి ఒక్కరూ నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవా లని సూచించారు. ముఖ్యంగా రైతులు ప్రస్తుత వాతావ రణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల



సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గ్రామంలో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు వ్యవసాయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, తదిత రులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి ఆజాద్ కృషి చిరస్మరణీయం



ప్రజాపక్షం / మెదక్ : దేశ స్వాతంత్ర్య ఉద్య మంలో విశేష పాత్ర పోషించడంతో పాటు, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీ యుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ అన్నారు. ఆజాద్ 138వ జయంతిని పురస్కరించుకుని బుధ వారం మెదక్ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఆయన విగ్ర హానికి మల్లికార్జున్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సి లర్లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఆజాద్, స్వాతంత్ర్యం అనంతరం దేశ విద్యావ్యవస్థ బలోపేతానికి విశేష కృషి చేశా రని కొనియాడారు. విద్య ద్వారానే సమాజంలో చైతన్యం, సమానత్వం, అభివృద్ధి సాధ్య మని విశ్వసించిన ఆయన ఆశ యాలు నేటికీ ఆచరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అకిరెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు కౌన్సిలర్లు జుబేర్ అహ్మద్, సోహెల్, దీపక్ కుమార్, నాయకులు గడ్డ మీద కృష్ణగౌడ్, లింగారెడ్డి, మాయ మల్లేశం, మోచి కిషన్, కిరణ్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులు 16న ఎస్పి ఆఫీసు కు రావాలి

ప్రజాపక్షం/మెదక్ : మెదక్ జిల్లాలో అగ్రిగోల్డ్ బాండ్లు కొనుగోలు చేసి బాధితులుగా ఉన్నవారు ఈ నెల 16వ తేదీన మెదక్ జిల్లా పోలీస్ కార్యాయానికి రావాలని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు సూచించారు. అగ్రిగోల్డ్ బాండ్ బాధితుల వివరాల సేకరణలో భాగంగా సీఐడీ అధికారులు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి వివరాలు సేకరించను న్నారు. ఈ నెపథ్యంలో జిల్లాలో అగ్రిగోల్డ్ బాండ్లు కలిగి ఉండి, బాధితులుగా ఉన్న వారు నిర్ణీత తేదీన కార్యలయా నికి హాజరై తమ వివరాలను సంబంధిత అధికారులకు అందజేయాలని ఎస్పీ తెలిపారు. బాధితులు తమ వద్ద ఉన్న అగ్రిగోల్డ్ బాండ్లు, రసీదులు, ఇతర సంబంధిత ఆధారాలు, గుర్తింపు కార్డులను వెంట తీసుకురావాలని సూచించారు.

ఘనంగా హనుమాన్ మందిరం ధ్వజారోహన కార్యక్రమం



ప్రజాపక్షం/పాపన్నపేట : పాపన్నపేట మండల పరిధి లోని అబ్లాపూర్ గ్రామంలో బుధవారం రోజు హనుమాన్ మందిరం ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు. గ్రామ సర్పంచ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నీరుడి వెంకటేశం ఆహ్వానం మేరకు మండల పరి ధిలోని లింగాయిపల్లి గ్రామ సర్పంచ్ నిమ్మళగారి సిద్దప్ప, కందిపల్లి గ్రామ సర్పంచ్ పుట్టి ఎల్లయ్య, ముద్దాపురం సర్పంచ్ నాగరాజు, దౌలాపురం సర్పంచ్ అంజయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలే ముద్దు



ప్రజాపక్షం /అల్లాదుర్గం: మండల పరిధిలో గల ముస్లాపూర్ గ్రామ పంచా యతీ కార్యాలయంలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్ ని నోపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, రాబోయే రబీ సీజన్‌లో ఎల్ నినో ప్రభావం దృష్ట్యా రైతులు ఎట్టి పరి స్థితుల్లోనూ వరి పంట సాగు చేయవద్దని, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని శనగ, కుసుమ, పెసర, మినుము వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. పంట మార్పిడి పాటిస్తూ, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ పడిగే జ్యోతి, తహసీల్దార్ మల్లయ్య, మిషన్ భగీరథ డిఇ భాస్కర్ రెడ్డి, ఏపీవో సుధాకర్, ఇరిగేషన్ ఏఈ, వెటర్నరీ, డాక్టర్ మౌనిక, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, రైతులు తదిత రులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభం

ప్రజాపక్షం/కొండపాక : క్రీడలు విద్యార్థుల శారీరక దృఢత్వానికి, మానసిక వికాసానికి దోహదపడతాయని ఇంటర్ విద్యాధికారి రవీం దర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొండపాక లోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల లో జిల్లా స్థాయి క్రీడా పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర జాతీయస్థా యిలో క్రీడాకారులు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని తెలిపారు. ఈ పోటీలలో ఉమ్మడి మెదక్ జిల్లా లోని 14 బి.సి. గురుకుల పాఠశా లలకు చెందిన దాదాపు 500 మంది విద్యార్థులు అండర్ 17 విభా గంలో పాల్గొంటున్నారు. కార్యక్రమంలో ఆర్ సి ఓ రాజేశం డిసిఓ గోపాల్ రెడ్డి ప్రిన్సిపాల్ నాగ లత శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

జగదాంబ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



ప్రజాపక్షం/మెదక్ : జగ దాంబ అమ్మవారి కరుణ, సద్గురు సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారో గ్యాలతో సుభిక్షంగా ఉండాలని మాజీ ఉపసభాపతి పద్మాదేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. హవేలీఘనపూర్ మండలం రాజుపేట తండాలో నిర్వహించిన సద్గురు జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆలయ ఐదో వార్షికోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గిరిజన మహిళలతో కలిసి సంప్రదాయ నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ గిరిజనుల ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతిని కాపా డుకోవడం అభినందనీయమన్నారు. అమ్మవారి కృపతో పాడిపంట లతో గ్రామాలు కళకళలాడాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా నాయకులు కంఠారెడ్డి, తిరుపతి రెడ్డి, సర్పంచ్ సాయిలు, మాజీ సర్పంచులు సాయి గౌడ్, కిషన్, రాములు, మాజీ వైస్ ఎంపీపీ రాధాకిషన్ యాదవ్, భిక్షపతి రెడ్డి, సతీష్ రావు, కుక్కల రాములు, కుక్కల శ్రీనివాస్, రేడ్య లాల్య, రవి, భీమరాజు, నరసింహులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

సురక్ష నేత్రంతో గ్రామీణ ప్రాంతాలకు భద్రతా కవచం

ప్రజాపక్షం/కొండపాక : సీసీటీవీ కెమెరాలు నేరాల నిరోధానికి, జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ పేర్కొన్నారు కొండపాక మండలం మర్పడగలో ఏర్పాటు చేసిన 40 సీసీ కెమెరాలు బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, సీసీటీవీ కెమెరాలు నేరాల నిరోధానికి, జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. ఇవి నిరంతరం గ్రామాలను నిఘా నీడలో ఉంచుతూ, ప్రజలకు ఒక అదనపు రక్షణ పొరలా పని చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళు, వ్యాపార సముదాయాల వద్ద కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని తెలిపారు. కెమెరాలు ఏర్పాటు చేయడమే కాకుండా, వాటిని క్రమం తప్పకుండా నిర్వహించడం చాలా ముఖ్యమని టీవీ లేదా మొబైల్ ఫోన్ పాడైతే ఎలా రిపేర్ చేసుకుంటామో, అలాగే సీసీ కెమెరాలకు కూడా వెండర్లతో 23 ఏళ్ల పాటు సర్వీస్ కాంట్రాక్ట్ ఏర్పాటు చేసుకోవాలని, క్రమబద్ధమైన నిర్వహణ ఉంటే ఇవి చాలా కాలం సేవలు అందిస్తాయన్నారు. సైబర్ నేరాలు, ఉద్యోగ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని, విదేశాలకు పంపిస్తామని డబ్బులు అడిగే దళారులను నమ్మవద్దన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు అడిగితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం ఫోన్లలోనే మన ఆర్థిక, వ్యక్తిగత సమాచారం ఉంటోందని బ్యాంక్ పిన్‌లు, పాస్‌వర్డ్‌లను ఫోన్లలో సేవ్ చేయవద్దని తెలిపారు. గ్రామంలోని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. 23 గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి, గ్రామ ప్రజలకు పోలీస్ కమిషనర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ గ్రామాలను ఆదర్శంగా తీసుకుని జిల్లాలోని మిగతా గ్రామాలు కూడా ముందుకు వచ్చి, స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్దిపేట్ త్రీ టౌన్ ఇన్స్ పెక్టర్ లక్ష్మీబాబు,గ్రామ సర్పంచ్ ఆకారం బాల్ రాజు ఎంఇఓ శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే వెలికట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను అడిషనల్ డిసిపి సుభాష్ చంద్ర బోస్ ప్రారంభించారు. ఎస్ఐ బాలకృష్ణ సర్పంచ్ మానస సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



వడ్లకొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో బుధవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ దుర్గా రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని,ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కుమార్, పాండవపురం సర్పంచ్ శంకర్,ఉప సర్పంచ్ వాణికిషన్, నాయకులు వంగ తిరుమల్‌రెడ్డి, ఐలయ్య, కుమార్, కనకయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రాంగణంలో సిసి పనులు ప్రారంభం

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో సిసి నిర్మాణ పనులను బుధవారం మిట్టపల్లి గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణాన్ని సిసితో అభివృద్ధి చేయడానికి గ్రామ పంచాయతీ నిధులతో పనులను ప్రారంభించామని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడానికి గ్రామ పంచాయతీ పాలక వర్గం కృషి చేస్తుందన్నారు. గ్రామంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సౌమ్య,పంచాయతీ కార్యదర్శి కుమార్,ఉప సర్పంచ్ వాణి కిషన్,వార్డు సభ్యులు,అంకు శావలి,జెపి యాదవ్,తిరుమల్,మాజీ సర్పంచ్ పయ్యావుల రాములు,మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ కనకయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలు.. ఉద్యోగ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/మద్దూరు/ధూళ్మిట్ట : గ్రామీణ ప్రాంతాల్లో నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తూ సిద్దిపేట పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ''సిద్దిపేట సురక్ష నేత్ర'' కార్యక్రమంలో భాగంగా ధూళ్మిట్ట మండలం బైరాన్‌పల్లి గ్రామంలో 30 సీసీటీవీ కెమెరాలను సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్ ఐపిఎస్ గ్రామ సర్పంచ్ బర్మ రాజమల్లయ్యతో కలసి బుధవారం ప్రారంభించారు. దీంతో బైరాన్‌పల్లి గ్రామం నిరంతర పోలీస్ నిఘా పరిధిలోకి వచ్చింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోలీసులను నిర్భయంగా సంప్రదించాలని, ప్రజలు పోలీసుల మధ్య స్నేహపూర్వక సంబంధాలు పెంపొందించేందుకు తాము కృషిచేస్తున్నట్లు ఆమే పేర్కొన్నారు. డిజిటల్ భద్రత, సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటు గ్రామ పంచాయితీ పాలకవర్గం, గ్రామ ప్రజలను సీపీ అభినందించారు. అనంతరం గ్రామంలోని చారిత్రాత్మక బురుజును సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్ ఐపిఎస్ సందర్శించి, అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అని హూస్నాబాద్ ఏసిపి సదానంద్, చేర్యాల సీఐ బానోత్ రమేష్ నాయక్ ఎస్ఐ అపూర్వరెడ్డి, కొమురవెల్లి ఎస్ఐ మహేష్‌లతో పాటుగా పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.



గంగపుత్ర జాతిపిత ఆచార్య సందిరి బాలయ్యకు ఘన నివాళి



ప్రజాపక్షం/నిజాంపేట : గంగపుత్ర సమాజ ఐక్యత, అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఆచార్య సందిరి బాలయ్య అని గంగపుత్ర సంఘం నాయకులు కొనియాడారు. బుధవారం నిజాంపేట మండల కేంద్రంలో ఆయన 115వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1911 నవంబర్ 11న జన్మించిన సందిరి బాలయ్య గంగపుత్ర సమాజంలో విద్యాపై తన్యం, ఐక్యత, ఆత్మగౌరవం పెంపొందించేందుకు విశేష కృషి చేశారని తెలిపారు. 1934లో హైదరాబాద్‌లో గంగపుత్ర సంఘాన్ని స్థాపించి, మహాసభల ద్వారా సమాజాన్ని సంఘటితం చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా గంగపుత్రులు విద్యా, ఉపాధి, సామాజిక అభివృద్ధిలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మంగిలిపల్లి సత్తయ్య, పంపరి శేఖర్, నగేష్, పెద్దబోయిన స్వామి, పాక రమేష్, కోతోళ్ల స్వామి, మంగిలిపల్లి సిద్దరాములు, తిరుమలయ్య, కనకరాజు, కోతోళ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రెండు, మూడు రోజుల్లో చెరుకు మద్దతు ధర

ప్రజాపక్షం /సంగారెడ్డి : చెరుకు రైతులకు గిట్టుబాటు అయ్యేలా ప్యాక్టరీ యాజమాన్యాలు మద్దతు ధర నిర్ణయించి చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంగీత సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చక్కెర ప్యాక్టరీల ప్రతినిదులు రైతు సంఘాల ప్రతినిధులు చెరుకు రైతులు చక్కెర శాఖ అదికారులతో చెరుకు ధర నిర్ణయంపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల అభివృద్ధి రైతుల సంక్షేమం రెండింటిని దృష్టిలో ఉంచుకుని ప్యాక్టరీ యాజమాన్యాలు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పరిశ్రమలు ,వ్యవసాయం సమాంతరంగా అభివృద్ధి చెందేలా సహకరించాలన్నారు. రైతులు ,చక్కెర ప్యాక్టరీల యాజమాన్యాలు నష్టపోకుండా రైతులకు గిట్టుబాటు అయ్యే విధంగా సహితుకమైన ధర నిర్ణయించాలని పేర్కొన్నారు. సమావేశంలో రైతులు మాట్లాడుతూ ఎలొనినో ప్రభావంతో చెరకు దగుబడులు తగ్గి సాగు ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఫ్యాక్టరీలు సాదరణంగా చెల్లించే నిర్ణీత ధర కంటే ఎక్కువ ధర చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. చెరుకు టన్నుకు కనీసం ఐదు వేల రూపాయలు మద్దతు దర చెల్లించేలా ప్యాక్టరీ యాజమాన్యాంలు నిర్ణయం తీసుకోవాలని కోరారు. పొరుగు రాష్ట్రాలైన ,కర్ణాటక, మహారాష్ట్రలో చెరుకు మెరుగైన ధర లబిస్తోందని అక్కడే ప్యాక్టరీలకు చెరుకు సరఫరా చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు . డీజిల్ ధరలు చెరుకు నరికే కూలీల ఖర్చులు రవాణా చార్జీల పెరుగుదలను పరిగణనలోకి తీసుకోవాలని ఏడాది పొడవునా శ్రమించి చెరుకు పంట సాగు చేస్తున్న రైతులకు వారి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కేలా ప్యాక్టరీ యాజమాన్యాలు ధర నిర్ణయించాలని కోరారు. చెరకు నరికే కూలీల ఖర్చులు రవాణా వ్యయాలను దృష్టిలో ఉంచుకుని రైతులకు న్యాయం జరిగేలా దర ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిడిసీ సంగారెడ్డి చైర్మన్ రాష్ట్ర చెరుకు పరిశ్రమ పునరుద్ధరణ, కమిటీ సభ్యుడు జి. రాంరెడ్డి, సిడిసి రాయికోడ్ చైర్మన్ ఎండి మోబిన్ రైతు ప్రతినిదులు నరసింహారెడ్డి, రామకృష్ణ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి , మాదవరెడ్డి, నాజర్ మల్లారెడ్డి, చందర్, తదితరులు ప్యాక్టరీ ప్రతినిధులు చక్కెర శాఖ అధికారులు రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి ,నారాయణ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అందుబాటులో శెనగ విత్తనాలు

ప్రజాపక్షం/కొండపాక : ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల దృశ్య పప్పు దినుసుల పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని ఉద్దేశంతో రాయితీపై శనగ విత్తనాలను ప్రభుత్వం అందజేస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి శివరామకృష్ణ తెలిపారు. ఎన్‌బిఈజి 47 రకం విత్తనాలు 40 శాతం సబ్సిడీపై కొండపాక మండల రైతులకు వెలికట్ట ఆగ్రో రైతు సేవ కేంద్రం లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు తదితర వివరాలు తీసుకెళ్లి విత్తనాలు పొందవచ్చునని తెలిపారు. రాయితీ వివరాలు పూర్తి ధర 100 రూపాయల కిలో. రాయితీ కిలో 40 రూపాయలు. రైతు చెల్లించాల్సినది కిలో 60 రూపాయలు. 25 కిలోల బ్యాగు కి రైతు చెల్లించాల్సిన ధర 1500. గా ఉంటుందన్నారు. ఈ రాయితీ విత్తనాలను శనగ పంట వేయదలచిన రైతులు ఉపయోగించుకోవాలని కొండపాక మండల రైతుల రైతులకు సూచించారు. కుక్కునూరు పల్లి మండలంలోని రైతులకు డిసి ఎంఎస్ కేంద్రం కుకునూరుపల్లి నందు రైతులకు శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి గోవిందరాజులు తెలిపారు.

రైతులకు ప్రభుత్వ పథకాలు చేరవేయడమే లక్ష్యం....



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను రైతులకు అందేలా కృషి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని సిద్దిపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపి కృష్ణ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం నాంచారుపల్లి గ్రామంలో బుధవారం వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిద్దిపేట నియోజక వర్గ ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని,రైతులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరించడానికి,నిరంతరం కృషిచేస్తామని గోపికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి,నాయకులు శ్రీనివాస్, జనార్ధన్ రెడ్డి, ప్రభాకర్, శ్రవణ్, ఉప సర్పంచ్, వార్ మెంబర్స్, రైతులు పాల్గొన్నారు.

సోనియా గాంధీ జీవిత చరత్ర పై తెలుగు సినిమా తీస్తా



ప్రజాపక్షం /సంగారెడ్డి : కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జీవిత చరత్ర ఆదారంగా తెలుగు సినిమా నిర్మించనున్నట్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రకటించారు. బుదవారం సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోనియాగాంధీ రాసిన '' జులాంగింగ్ '' ఏ జర్నీ ఆప్ లవ్ '' పుస్తకం ఆదారంగా సినిమా రూపొందిస్తానని వెల్లడించారు. ఇందు కోసం పార్టీనాయకులు డబ్బులు సిద్దం చేసుకోవాలని సూచించారు. సంగారెడ్డి నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలే ఈ చిత్రానికి నిర్మాతలుగా వ్యవహరిస్తారిస్తారని తెలిపారు. ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి సినిమా నిర్మాణ ప్రక్రియ ప్రారంబిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ,పీసీసీ అద్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ చేతుల మీదుగా షూటింగ్ ప్రారంభిస్తామని ప్రకటించారు.

రమణీయ ఎన్‌క్లేవ్ ఫేజ్ -1 కాలనీ వాసులకు ప్రత్యేక వినతి

ప్రజాపక్షం /పటాన్‌చెరు: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రమణయ్య ఎంక్లేవ్ ఫెస్ వన్‌లో శివకేశవులకు ఎంతో ఇష్టమైన కార్తీక మాసం ప్రారంభమైంది. మన అభయాంజనేయస్వామి ఆలయంలో మన కాలనీ వాసీ శివారెడ్డి కానుకగా ఇచ్చిన దీపాల స్టాండ్‌లో దీపారాదన ప్రతి రోజు సాయంత్రం 5.30 గంటలకు జరుగుతొంది. దీపాల స్టాండ్‌లో దీపాలు వెలిగించడానికి అవసరమైన నూనె వత్తులు ఆలయంలో ఉన్నాయి. ఎవరైనా భక్తులు నూనె వత్తులు తీసుకువచ్చినా నా అభ్యంతరం లేదు. మహిళలు ,కుటుంబ సభ్యులు ఆలయంలో జరిగే దీపారాదన కార్యక్రమానికి హాజరై భగవంతుడి ఆశీస్సులు పొందగలరు దన్యాదాలతోశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ.

ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కలిగిఉండాలి

ప్రజాపక్షం/ సిద్దిపేట : తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధిపేట చైర్మన్ సుదర్శన్ మార్గదర్శకత్వంలో, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె సౌజన్య ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వాకథాన్, న్యాయ అవగాహన, రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సిద్ధిపేట జిల్లా కోర్టు ప్రాంగణం నుంచి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల వరకు వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. సుదర్శన్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు చట్టాలపై



అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 25 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడే మహత్తరమైన సేవ అని పేర్కొంటూ, సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి రక్త దానం చేసిన దాతలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో వై. జయప్రసాద్, Iఅడిషనల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి, శ్రీ ఎన్. సంతోష్ కుమార్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బి. సాధన, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి తరణి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ బాబు, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, కె. సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, డాక్టర్ జి. శ్రావణి, న్యాయస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూ రీసర్వేతో రైతులకు భూ ఆధార్



ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా భూముల రీ సర్వే కార్యక్రమంపై బుధవారం మద్దూరు మండలం నర్సాయిపల్లి గ్రామపంచాయితీలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్, మద్దూరు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శనిగరం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ, నిజాం పాలనలో తొలిసారి భూముల సర్వే జరిగిందని, మళ్లీ ప్రస్తుతం ప్రభుత్వం భూముల రీ సర్వే చేపడుతోందన్నారు. ఈ సర్వే ద్వారా ప్రతి రైతుకు భూ ఆధార్‌తో పాటు భూమికి సంబందించిన సర్వే మ్యాప్ అందించనున్నట్లు ఆర్డీవో రామ్మూర్తి వివరించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు తహసీల్దార్ రహీం, గిర్దావర్ కృష్ణ, సర్వేయర్ గంగాధర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.భాస్కర్, గ్రామ పరిపాలన అధికారి రవి, రైతులు, గ్రామస్థులు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంటల వ్యవధిలోనే సురక్షితంగా లిదండ్రులకు అప్పగించిన సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు

ప్రజాపక్షం/ సిద్దిపేట : పాఠశాలకు వెళ్లేందుకు ఇష్టంలేక పారిపోయిన ఇద్దరు పిల్లలను గంటల వ్యవధిలోనే పట్టుకొని తల్లిదండ్రులను సిద్దిపేట పన్‌టౌన్ పోలీసులు అప్పగించారు. ఈసంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. వన్‌టౌన్ సిఐ కథనం ప్రకారం వివరాలు ఇలా వున్నాయి. బుధవారం మధ్యాహ్నం 12:00 గంటల సమయంలో కామారెడ్డి జిల్లా, మాచారెడ్డి మండలం, చుక్కాపూర్ గ్రామానికి చెందిన పంది లత తన కూతురు నిహారిక (13) ఆవునూరి గూడెం కు చెందిన లత చెల్లె అయినా కోరేపు రేఖ కుమార్తె రిషిక వయసు 9 సంవత్సరాలు దీపావళి సెలవుల అనంతరం పాఠశాలలో దింపేందుకు తీసుకువస్తుండగా, మార్గమధ్యంలో సిద్దిపేటలోని రంగధాంపల్లి చౌరస్తా వద్ద బస్సు కోసం వేచి ఉండగా ఈ క్రమంలో పాఠశాలకు వెళ్లడం ఇష్టం లేని ఇద్దరు బాలికలు తమ తల్లికి తెలియకుండా అక్కడి నుంచి పారిపోయారు.

దీంతో ఆందోళనకు గురైన తల్లి పంది లత సిద్దిపేట1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన సిద్దిపేట1 టౌన్ సీఐ పి. మహేందర్ రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో బాలికలు పెద్దగుండవెల్లి గ్రామం వైపు వెళ్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని ఇద్దరు బాలికలను సురక్షితంగా గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు పాఠశాలకు వెళ్లే సమయంలో మరియు తిరిగి ఇంటికి వచ్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిద్దిపేట టౌన్ పోలీసులు సూచించారు.

స్నేహితులు జ్ఞాపకార్థం.. పాఠశాలకు వాటర్ ఫిల్టర్

ప్రజా పక్షం/ అల్లాదుర్గం: చిల్వర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ చారి , మహమ్మద్ రిజ్వాన్ గర్లా జ్ఞాపకార్థం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం (2012–2013) Batch . చెందిన విద్యార్థులు వాటర్ ప్యూరిఫైయర్‌ను . అందజేశారు. అలాగే పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసి, పాఠశాల చిన్నారులకు స్నాక్స్ పంపిణీ చేసి విద్యార్థుల అభిమానాన్ని చాటుకున్నారు.

ప్రభుత్వాలు మారుతున్నా.. భూనిర్వాసితుల వేతలు తీరలేదు



ప్రజాపక్షం/ సిద్దిపేట : ప్రభుత్వాలు మారుతున్నా ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతుల బతుకులు మారడం లేదని, పలు ప్రాజెక్టుల భూ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లన్నసాగర్, కొండపోచమ్మ, రంగనాయకసాగర్, అంతగిరి, గౌరవెల్లి ప్రాజెక్టుల భూ నిర్వాసితులు మాట్లాడుతూ 2016లో నిర్వహించిన దీక్షలో అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న రేవంత్‌రెడ్డి తమ సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న ఆయన తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో జీవో నంబర్ 123 ద్వారా తమ భూములను బలవంతంగా తీసుకున్నారని, ఇప్పటికీ పూర్తిస్థాయిలో పరిహారం అందలేదని వాపోయారు. ప్రాజెక్టులు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా అనేకమంది నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలు కూడా అందలేదన్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు విన్నవించడంతో పాటు కోర్టులను ఆశ్రయించినా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పలుకుబడి ఉన్నవారికి భూములు, ఇళ్లు కేటాయించి, అర్హులైన కొంతమంది భూ నిర్వాసితులను విస్మరించారని ఆరోపించారు. ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్దిపేట జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, ఆలోపే తమకు రావాల్సిన నష్టపరిహారం చెల్లించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ కుటుంబాలతో కలిసి పాదయాత్రగా ముఖ్యమంత్రి ఇంటికి చేరుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో భూ నిర్వాసితులు ఎండీ హయతుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, పోచయ్య, ప్రవీణ్, బాబు, ప్రభాకర్, ఎల్లా రెడ్డి, ఉమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లేత సూర్యకిరణాలను ఆస్వాదిస్తూ– ఊర పిచ్చుకల సందడి

ప్రజాపక్షం/అల్లాదుర్గం: ఉదయాన్నే ప్రకృతి ఒడిలో లేత సూర్యకిరణాలు మెల్లగా విరజిమ్ముతుండగా.. ఊర పిచ్చుకలు తమ ఆటపాటలతో సందడి చేస్తున్న మంగళవారం ప్రజా పక్షం కెమెరా చిక్కిన దృశ్యం చూపరులను ఆకట్టుకుంటోంది. చల్లని గాలుల మధ్య సూర్యరశ్మిని ఆస్వాదిస్తూ చెట్ల కొమ్మలపై వాలుతూ, ఒక కొమ్మ నుంచి మరో కొమ్మకు ఎగురుతూ పిచ్చుకలు చేసే అల్లరి చూపులకు కనువిందు చేస్తోంది. ప్రకృతిలోని అందాలకు పక్షుల కదలికలు మరింత శోభను చేకూరుస్తున్నాయి. పక్షుల కోసం ఇంటి పరిసరాల్లో నీటి పాత్రలు, గింజలు ఏర్పాటు చేస్తూ వాటి మనుగడకు సహకరించాలని ప్రకృతి ప్రేమికులు సూచిస్తున్నారు. ప్రకృతి అందాలు, పక్షుల కిలకిలరావాలు మనిషికి మానసిక ప్రశాంతతను అందిస్తాయనడానికి ఈ పిచ్చుకల సందడే నిదర్శనం.

అండాశయ తిత్తులపై మహిళలు అప్రమత్తంగా ఉండాలి...

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: మహిళల్లో అండాశయ తిత్తుల సమస్య పట్ల అప్రమత్తంగా ఉండాలని శ్రీకర హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ సంధ్యాల క్రాంతి ప్రియ తెలిపారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ అండాశయాల్లో ద్రవం లేదా ఇతర పదార్థాలతో చిన్న సంచుల మాదిరిగా ఏర్పడే వాటిని అండాశయ తిత్తులుగా పిలుస్తారన్నారు. కడుపు కింది భాగంలో నొప్పి, నెలసరిలో అధికంగా లేదా అసాధారణంగా రక్తస్రావం కావడం,కడుపు ఉబ్బరం, నడుము నొప్పి వంటి లక్షణాలు కనిపించవచ్చన్నారు. పై లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. అల్ట్రాసౌండ్ తదితర పరీక్షల ద్వారా సమస్యను గుర్తించి చికిత్స అందించవచ్చన్నారు. ప్రతి అండాశయ తిత్తికి శస్త్రచికిత్స అవసరం ఉండదని, తిత్తి పరిమాణం, లక్షణాలు, మహిళ ఆరోగ్య పరిస్థితిని బట్టి చికిత్స నిర్ణయిస్తామని తెలిపారు. మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ క్రాంతి ప్రియ కోరారు.

కాంగ్రెస్ వచ్చింది.. కరువు తెచ్చింది

ప్రజాపక్షం/అల్లాదుర్గం: ఎల్ నినో పేరుతో చేతులు దులుపుకుంటున్న సర్కార్ తీరుపై బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సాయి కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో కాళేశ్వరం నీళ్లతో చెరువులు, కుంటలు నిండి కళకళలాడేవని అన్నారు. రైతులు రెండు పంటలు పండించి సంతోషంగా ఉండేవారని గుర్తు చేశారు. రైతు భరోసా లేదు, పూర్తి స్థాయిలో రుణమాఫీ లేదు, కరువు సాయం లేదని, పథకాల పేరుతో ప్రజలను రైతులను పూర్తిగా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.అల్లాదుర్గం మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి, నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు నష్టపరిహారంఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలి

ప్రజాపక్షం /సంగారెడ్డి ; నెలవారీ సమీక్షలో భాగంగా బుదవారం సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసుల దర్యాప్తులో నాణ్యత పెండింగ్‌లో కేసుల పరిష్కారం ఎన్‌బిడబ్ల్యూ ఎగ్జిక్యూషన్ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రజా భద్రత సైబర్ నేరాల నియంత్రణ ప్రజల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి రోడు ప్రమాదాల నివారణకు అత్యధిక ప్రాదాన్యత ఇవ్వాలని ఎస్పీ అధికారులకు సూచించారు. తరచూ ప్రమాదాలను జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి ఆయ ప్రాంతాల్లో ప్రమాద సూచక బోర్డులు స,సీసీ కెమెరాల ఏర్పాటు చేయించాలన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే సంబందిత రహదారులు అధికారులతో సమన్వయం చేసుకుని సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసర మైనప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయించం రహదారులకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు పొదలను తొలగించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న గ్రామాల్లో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా ట్రాపిక్ నిబందనలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ఈ నెలవారి సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీస్పీలు సత్యయ్య గౌడ్, ప్రబాకర్, వెంకట్‌రెడ్డి, సైదా నాయక్, డిసిఆర్బీ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ సదా నాగరాజు, జిల్లా ఇన్స్‌పెక్టర్లు హె స్‌హెచ్‌ఓలు. ఆర్ఐలు సురేష్, నాయక్ రాజశేఖర్ రెడ్డి డానియల్, సబ్‌ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచిన ఎమ్మెల్సీ

ప్రజాపక్షం /రాంచంద్రాపురం : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను తన సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించి ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మరోసారి తన గొప్ప మానవత్వాని చాటుకున్నారు. ప్రమాద సమయంలో స్వయంగా రంగంలోకి దిగి సహాయక చర్యలను పర్యవేక్షించి భాదితులకు అండగా నిలిచారు. బుదవారం ఉదయం ఎమ్మెల్సీ అంజిరెడ్డి తన అధికార పర్యటన నిమిత్తం ఔటర్ రింగ్ రోడు మీదుగా వెళ్లుండగా అదే మార్గంలో ఒ కారు అదుపు తప్పి ఘోరా ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున అంజిరెడ్డి కాన్వాయ్‌ను వెంటనే ఆపీ కారులో క్షత గాత్రులను గమనించి అంబులెన్స్ కోసం వేచి చూస్తే ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని గ్రహించారు. బీజేపి సంగారెడ్డి జిల్లా అద్యక్షురాలు గోదావరి జిల్లా ప్రదాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డితో కలిసి వెంటనే స్పందించి బాదితులకును తన సొంత వాహనంలో ఎక్కించి సురక్షితంగా సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రకి చేరుకున్న వెంటనే అత్యవసర వైద్య విభాగాన్ని అ అత్యవసర వైద్య విభాగాన్ని అప్రమత్తం చేసిన ఆయన డాక్టర్లతో మాట్లాడి క్షతగాత్రులకు ఏలాంటి ఆలస్యం లేకుండా మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాదితులకు అందుతున్న చికిత్సనుస్వయంగా పర్యవేక్షించి వారి కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పారు. ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడటమే ప్రథమ కర్తవ్యమని నిరూపించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఉదార స్వభావాన్ని స్థానికులు ,ప్రయాణికులు అభినందించారు.

